ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05-09-2025 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. మహిళ నాయకత్వంలోని అభివృద్ధిని ప్రోత్సహించడానికి కుమార్తెలకు సాధ్యమైనంత ఉత్తమమైన విద్యను అందించడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. నూతన వస్తు సేవ పన్నుల విధానంలో వస్తు సేవల వినియోగం పెరిగి మూలధన వ్యయంపై ఎటువంటి ప్రభావం చూపదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

3. ఇటీవల చేపట్టిన కొత్త తరం వస్తు సేవల పన్నుల సంస్కరణలు చారిత్రాత్మకమైనవి సమగ్రమైనవి అని కేంద్ర వాణిజ్యం పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు.

4. మారిషస్ ప్రధాన మంత్రి నవీన్‌చంద్ర రాంగులాం ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు భారత్ లో పర్యటిస్తారు.

PREZ-TEACHERS DAY

మహిళ నాయకత్వంలోని అభివృద్ధిని ప్రోత్సహించడానికి కుమార్తెలకు సాధ్యమైనంత ఉత్తమమైన విద్యను అందించడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు 2025ను ప్రదానం చేసిన తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి , బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖంగా ప్రస్తావించారు. కుమార్తెల విద్యలో పెట్టుబడి కుటుంబ , సమాజ దేశ అభివృద్ధికి అమూల్యమైన సహకారం అని ఆమె అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న బాలికల నిష్పత్తి గణనీయంగా పెరిగిందని రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు.
(బైట్ - ద్రౌపది ముర్ము)

NSD

**SITHARAMAN - GST REFORMS**

నూతన వస్తు సేవ పన్నుల విధానంలో వస్తు సేవల వినియోగం పెరిగి మూలధన వ్యయంపై ఎటువంటి ప్రభావం చూపిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఒక ప్రైవేటు ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 99 శాతం వస్తు సేవలు సున్నా, ఐదు, 18 శాతాల పరిధిలోకి వచ్చాయని అన్నారు. మొట్టమొదటి సారిగా కాంపన్ సెషన్ సెస్ తో సహా వస్తు సేవ పన్నుల సమగ్ర విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందని ఆర్థికమంత్రి అన్నారు. పెట్రోలియం, ఆల్కహాల్ ఉత్పత్తులు వస్తు సేవ పరిధిలోకి రావని ఆమె అన్నారు.

NSD

GOYAL-BJP

ఇటీవల చేపట్టిన  కొత్త తరం వస్తు సేవల పన్నుల సంస్కరణలు చారిత్రాత్మకమైనవి సమగ్రమైనవి అని బిజెపి సీనియర్ నాయకుడు  కేంద్ర వాణిజ్యం పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ , దేశంలోని వినియోగదారులకు చెప్పుకోదగ్గ ఉపశమనం కలిగిందని, ఇది వ్యాపార సౌలభ్యాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. రైతులు, యువత, మహిళలు, MSMEలు, వినియోగదారులు  వ్యాపారవేత్తలు వంటి దేశంలోని ప్రతి వర్గం ఈ నెల 22న నవరాత్రి మొదటి రోజున ఈ కానుకను అందుకుంటారని ఆయన అన్నారు. ఒకప్పుడు ఏకీకృత పన్ను వ్యవస్థ గురించి ఆలోచన చేసినది మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని మంత్రి అన్నారు.  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత ,  సంకల్పం వల్లే వస్తు సేవల పన్ను రూపంలో సాకారమయిందని గోయల్ అన్నారు.

BYTE

NSD

**PRALHAD JOSHI – MEETING**

సంప్రదాయ ఇంధన కనిష్ఠ వినియోగం కోసం కొత్త జియో థర్మల్ విధానంతో ముందుకు రావాలని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అధికారులకు సూచించారు. పరిశ్రమలకు హితమయ్యే భారత పునరుత్పాదక ఇంధనాలతో సమ్మిళితం అయ్యేలాగా రూపొందించే ఆ విధానం.. సంప్రదాయ ఇంధన వినియోగాన్ని తగ్గిస్తుందని ఆయన సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. 'భారత్ లో జియో థర్మల్ ఇంధన బలాబలాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

NSD

PM-PRADHAN ARTICLE

జాతీయ విద్యా విధానం ( NEP) 2020 ప్రాముఖ్యతపై కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక ఆంగ్ల దినపత్రికలో రాసిన కథనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పంచుకున్నారు. ఈ వ్యాసంలో , దేశం స్వావలంబన అభివృద్ధి వైపు పయనించడానికి NEP 2020 కేంద్రంగా ఉందని ప్రధాన్ అభివర్ణించారు. PM eVidya, DIKSHA SWAYAM వంటి వేదికల మద్దతుతో నేడు ఉపాధ్యాయులు డిజిటల్ తరగతి గదులు , కృత్రిమ మేధస్సు , మారుతున్న పాఠ్యాంశాలు విభిన్న అభ్యాస అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన అమలు చేస్తున్నారని మంత్రి వివరించారు.

NSD

UN-INDIA-UKRAINE

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణను పరిష్కరించడానికి ఇటీవలి సానుకూల పరిణామాలను మన దేశం స్వాగతించింది. ఇంధన ధరలు సహా యుద్ధం అనంతర పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ , సంఘర్షణను పరిష్కరించడానికి చర్చలు దౌత్యం అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావించింది. ఉక్రెయిన్ వివాదంపై చర్చ సందర్భంగా ఐక్యరాజ్యసమితికి భారతదేశ శాశ్వత ప్రతినిధి పి హరీష్ UN జనరల్ అసెంబ్లీలో మాట్లాడారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలకు మద్దతు ప్రకటిస్తూ , గత నెల 15వ తేదీన అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఈ విషయంలో సాధించిన పురోగతిని హరీష్ ప్రశంసించారు.

NSD

MEA – BRIEFING

మారిషస్ ప్రధాన మంత్రి నవీన్‌చంద్ర రాంగులాం ఈ నెల 9 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు భారత్ లో పర్యటిస్తారని ప్రస్తుత పదవీకాలంలో ఆయన భారత్ లో చేస్తున్న తొలి విదేశీ ద్వైపాక్షిక పర్యటన ఇదేనని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ పర్యటనలో , ఢిల్లీతో పాటు , మారిషస్ ప్రధాన మంత్రి ముంబై , వారణాసి, అయోధ్య తిరుపతిలను కూడా సందర్శిస్తారని ఆయన అన్నారు. ఆస్ట్రేలియాలోని భారతీయులపై నిరసనలపై మీడియా అడిగిన ప్రశ్నకు , ఆగస్టు 31న ఆస్ట్రేలియా అంతటా అనేక నగరాల్లో వలస వ్యతిరేక నిరసనలు జరిగాయని , ఈ విషయంలో భారత హైకమిషనర్ , కాన్సులేట్ జనరల్‌లు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో పాటు ఆ దేశంలోని భారత పౌర సమాజ సభ్యులతో కూడా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ చేసిన తాజా పోస్ట్ పై మీడియా అడిగిన ప్రశ్నకు జైస్వాల్ స్పందిస్తూ , దీనిపై మంత్రిత్వ శాఖ ఎటువంటి వ్యాఖ్యలు చేయదని అన్నారు. క్వాడ్ సమ్మిట్ పై అడిగిన ప్రశ్నకు, క్వాడ్ అనేక రంగాలలో ఉమ్మడి ఆసక్తులపై చర్చించడానికి ఒక విలువైన వేదిక అని , నలుగురు భాగస్వాముల మధ్య దౌత్యపరమైన సంప్రదింపుల ద్వారా నాయకుల సదస్సు జరగనుందని ఆయన అన్నారు. అమెరికా భారత్ల మధ్య సంబంధం చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. ఈ భాగస్వామ్యం అనేక మార్లు మార్పులను సవాళ్లను ఎదుర్కొందని జైస్వాల్ అన్నారు. భారత్ రెండు దేశాలు కట్టుబడి ఉన్న ముఖ్యమైన ఎజెండాపై దృష్టి సారించిందని పరస్పర గౌరవం ఉమ్మడి ఆసక్తుల ఆధారంగా సంబంధం ముందుకు సాగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

NSD

PUTIN-WESTERN TROOPS

ఉక్రెయిన్‌లో మోహరించిన ఏ పాశ్చాత్య దళాలైనా  రష్యా దాడి చేయడానికి చట్టబద్ధమైన లక్ష్యాలుగా ఉంటాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈరోజు  వ్లాదివోస్టాక్‌లో జరిగిన ఆర్థిక వేదికలో అన్నారు. ఉక్రెయిన్‌కు యుద్ధానంతర భద్రతా హామీలను అందించడానికి భూ, జల  ఆకాశమార్గాలలో కూడా రక్షణను అందించే ఒక అంతర్జాతీయ భద్రతాదళం తో సహా 26 దేశాలు ప్రతిజ్ఞ చేశాయని  , ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రకటించిన ఒక రోజు తర్వాత  పుతిన్ ఈ ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి తలపడడానికి గల కారణాలలో ఒకటి నాటో  , ఉక్రెయిన్‌ను సభ్య దేశంగా చేర్చుకోకుండా  ఉక్రెయిన్‌లో నాటో దళాలను ఉంచకుండా నిరోధించడమే అని రష్యా చాలా కాలంగా వాదిస్తోంది.

NSD

<u>**వాతావరణం**</u>

తెలంగాణలో రాబోయే మూడు రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ  కేంద్రం  తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. రేపు , ఎల్లుండి ఆదిలాబాద్ ,  కొమరంభీం ఆసిఫాబాద్ ,  మంచిర్యాల,  నిర్మల్,  నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని యెల్లో అలర్ట్ జారీ చేసింది.

(డెస్క్)

PREZ-FLOOD

దేశవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ  సహాయ చర్యలలో పాల్గొన్న వారి స్ఫూర్తిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. ఈ సంవత్సరం వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల గురించి తెలుసుకున్న ప్రతిసారీ తాను తీవ్రంగా బాధపడినట్లు రాష్ట్రపతి ఒక సామాజిక మాధ్యమం పోస్ట్‌లో పేర్కొన్నారు. కొండలలో మేఘా విస్ఫోటనాలు మైదానాలలో వరదలు భారీ ప్రాణనష్టం కలిగించాయని , ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, అస్సాంతో పాటు దేశంలోని అనేక ఇతర ప్రాంతాలలో ప్రాణ నష్టం ఆస్తుల  విధ్వంసం సంభవించాయని ఆమె అన్నారు. ఈ ఆపత్కాలంలో విపత్తుల బారిన పడిన ప్రజల దుఃఖాన్ని దేశం పంచుకుంటోందని , సంక్షోభంలో వారితో ఉందని ఆమె అన్నారు. దేశం కలిసి ఈ సవాలును అధిగమిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

BHUTAN PM- AYODHYA

భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ తోబ్గే , ఆయన భార్య ఓం తాషి దోమాతో కలిసి ఈరోజు అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయం , హనుమాన్‌గరి ఆలయం  కుబేర్ తీలా వద్ద ప్రార్థనలు చేశారు. ఈ పర్యటన సందర్భంగా తోబ్గే శ్రీరామ ఆలయంలో జరుగుతున్న చివరి దశ నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు.  ఆలయ నిర్మాణ క్రమము ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి అధికారులు ఆయనకు వివరించారు.

NSD